రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# కెసిఆర్ ప్రభుత్వం .. దేశానికే దిక్సూచి



దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

**కీసర, ఆగస్టు7, ప్రభాతవార్త:**
కేసీఆర్ ప్రభుత్వం దేశానికే దిక్సూచిలా మారిందని, ఇలాంటి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మాల్లరెడ్డి తెలిపారు. సోమవారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 4,5,6,9,12వ వార్డులలో సుమారు 1 కోటి 50లక్షలు మున్సిపల్ నిధులు, 40 లక్షలు రాంకీ సిఎస్ఆర్ నిదులతో సీసీ రోడ్డు, భూగర్భ మురికి కాలువ పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అహర్నిశలు శ్రమిస్తున్న సీఎం కేసీఆర్ చల్లగా ఉండి రాష్ట్ర ప్రజలకు మరిన్ని పథకాలు తీసుకువచ్చి వారికి సంక్షేమం అందించాలన్నారు. ఇప్పటికే అభివృద్ధి, సంక్షేమం జోడెడ్ల మాదిరిగా పరిగెత్తిస్తున్నారని తెలిపారు. మున్సిపాలిటీలలో సమస్యలను తీర్చడానికి కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అనతి కాలంలోనే తెలంగాణ రాష్ట్రంను దేశంలో అన్ని రంగాల్లో ముందుంచారని ఇది మన అదృష్టమన్నారు. రాష్ట్ర పాలన, అభివద్ధి కొత్త పుంతలు తొక్కాలని మంత్రి ఆశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కమీషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్లు నాగాయపల్లి సుజాత శ్రీనివాస్, కొత్త హేమలత శ్రీనివాస్ గౌడ్, కొత్త సురేఖ భాస్కర్‌గౌడ్, మాదిరెడ్డి పావనిరెడ్డి, సంపనబోలు స్వప్న హరిగౌడ్, గురువెల్లి వెంకటరమణ, పాండాల అనురాధ యదిగిరిగౌడ్, వసుపతి రమేష్‌గౌడ్, రామారం శ్రీహరిగౌడ్, కో ఆప్షన్ సభ్యులు వహిదాబేగం, వడియాల రజిని, షేక్ షాదుల్లా, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపనబోలు హరిగౌడ్, నాయకులు మోర నరహరిరెడ్డి, మహ్మద్ ఖాజామియా, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలి

**-మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి**



ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7, ప్రభాతవార్త**
మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరిగింది. దీనిలో జిల్లా వ్యాప్తంగ 102ఫిర్యాదులు ప్రజావాణిలో అందినట్లు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్‌కు ప్రజలు విచ్చేసి తమ ఫిర్యాదులు, ధరఖాస్తులను, వినతులను జిల్లా అదనపు కలెక్టర్‌కు అందజేశారు. ఆయనతో పాటు డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రా వతితో కలిసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టర్ విజయేం దర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను, ధరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్క రించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ధరఖాస్తుదారుని సమస్యను ప్రభుత్వ నిబంధనలక అనుగుణంగ పరిష్కరించాలన్నారు. వివిధ శాఖలలో పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను కూడ సంబం ధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వాటిని పరిష్కరించే దిశగ అధికారులు తగు చర్యలు చేపట్టా లన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వివిధ శాఖల జిల్లా సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నోటరీ భూముల క్రమబద్ధీకరణకు సర్కారు గ్రీన్ సిగ్నల్

**-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి**

**వికారాబాద్, ఆగష్టు 7, ప్రభాతవార్త:**
మున్సిపల్ పరిధిలో వ్యవసాయేతర నోటరీ భూముల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అ ంమతించిందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం కటెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, నోటరీ ద్వారా కొనుగోలు చేసిన భూములను రెగ్యులర్ చేసుకునేందుకు కల్పించిన అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆన్ లైన్ మీ సేవా ద్వారా నోటరి భూముల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తుల స్వీకరిస్తున్నామని, ఇందుకు దరఖాస్తుతో పాటు నోటరీ డాక్యుమెంట్స్, లింక్ డాక్యుమెంట్స్, ఆస్తి పన్ను రసీదు, విద్యుత్ బిల్లు రసీదు, నీటి పన్ను రసీదులను జత చేసి మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇట్టి దరఖాస్తులను ఆగష్టు మాసం నుండి స్వీకరించడం జరుగుతుందన్నారు. నోటరి భూముల కింద ఆన్ లైన్‌లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# స్వాతంత్య్ర దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలి





మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్వాతంత్ర్యదినోత్సవ ఏర్పాట్ల కోసం పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, పాల్గొన్న అధికారులు

### వికారాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో...

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** 15న జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో స్వతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఈనెల 15న స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. పారిశుధ్య పనులతో పాటు టెంట్లు, షామియానాలు, తాగునీరు తదితర ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని రెవిన్యూ, మున్సిపల్, తదితర శాఖల అధికారులను సూచించారు. అన్ని సంక్షేమ శాఖల అధికారులు ప్రభుత్వ అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలపై స్టాల్స్, ట్యాబ్లూస్‌లను ఆకర్షణీయంగా ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమానికి వచ్చే అతిథులను ప్రోటోకాల్ పాటిస్తూ వారికి గ్యాలరీలు ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. గృహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులు అందించే దరఖాస్తులను సోమవారం నుండి సేకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. ఈ పథక కింద అధిక సంఖ్యలో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున అధికారులందరూ పది రోజుల పాటు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంటుందని అధికారులందరూ దీనిపై దృష్టి సారించాలని సూచించారు. అనంతరం ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి వివిధ సమస్యలపై ప్రజల నుండి 204 దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎంతో దూరం నుండి వ్యయ ప్రయాసాలకోర్చి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతి ఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వర చర్యలు చేపట్టి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

### మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో...

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కలెక్టరేట్ గ్రౌండ్‌లో ఘనంగ నిర్వహించ టానికి అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ఆ తరువాత కలెక్టరేట్ ప్రాంగణం, గ్రౌండ్‌లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఘనంగ నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయటానికి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగ జిల్లా అదనపు కలెక్టన్ విజయేందర్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగ నిర్వహించటానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తిలకించటానికి వచ్చే వారితో పాటు ముఖ్య అతిథి, అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండ సదుపాయాలు కల్పించాలన్నారు. ముఖ్య అతిథి గౌరవవందనంతో పాటు పోలీసు బందోబస్తును ఏర్పాట్లను చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. బారికేడ్స్, షామియానాలు, కుర్చీలు ఏర్పాటుకు ఏర్పాట్లు చూడాలన్నారు. ముఖ్య అతిథి వేదికను అలంకరణతో ముస్తాబు చేయాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించేలా విద్యాశాఖ అధికారులు చూడాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ముందస్తుగా తగు ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, కలెక్టరేట్ ఎఒ, సంబంధితశాఖల అధికారులు రాంమోహన్, పోలీస్ ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలి

**-3వ సారి సిఎంగా కెసిఆర్‌ను గెలిపించాలి**
**-చుక్కాపూర్, చెన్నారంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు ,శంకుస్థాపనలు**
**-చెన్నారం గ్రామ సభలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



గద్దర్‌కు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు

**తలకొండపల్లి ఆగస్టు7, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో జరిగే సాదారణ ఎన్నికల్లో తెలంగాణ ప్రాంతంలోని ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టి 3వ.సారి ముఖ్యమంత్రిగా కెసిఆర్ గెలిపించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కపూర్, చెన్నారం, పాతకోట తండాలో సుడిగాలి పర్యటన చేశారు. చుక్కాపూర్ గ్రామం నుండి ఖానాపూర్ వెళ్లే బిటి రోడ్డు పనులు ప్రారంభత్సవం, గంగాయిపల్లి తండాలో నిర్మించే బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. చుక్కాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించే గ్రామపంచాయతీ బిల్డింగ్ పనులకు శంకుస్థాపన అనంతరం చెన్నారం గ్రామంలో 7.50 లక్షలతో నిర్మించిన అండర్ డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవం 20లక్షల రూపాయలతో నిర్మించే మహిళ భవనం శంకుస్థాపన, 30లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు పనులు ప్రారంభోత్సవం చేశారు. నూతనంగా నిర్మించిన వైకుంఠధామం ప్రారంభించారు. చెన్నారం గ్రామంలో నూతనంగా మంజూరు అయిన రూ.20లక్షలతో నిర్మించే గ్రామ పంచాయతీ బిల్డింగ్ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం చెన్నారం గ్రామంలో సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ....రాష్ట్రంలోని కెసిఆర్ పాలన ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పలు సంక్షేమ అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. చెన్నారం గ్రామంలో ఇప్పటివరకు 2.50 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని చుక్కాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో 5.59 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు జరిగినట్లు ఆయన తెలిపారు. పడమటి తండా మీదుగా చెన్నారం రేఖ్యాతండా ,చల్లంపల్లి, కడ్తాల్ మీదుగా వెళ్లేందుకు 3.31 కోట్ల రూపాయలతో బిటి రోడ్డు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు 5వేల కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు తెచ్చినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 46లక్షల పెన్షన్లుకు గాను ప్రతి ఏటా 15వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని షాదిముబారాక్, కల్యాణలక్ష్మి క్రింద రాష్ట్రంలో ఇప్పటివకే 13 లక్షల చెక్కులు అందజేసినట్లు జైపాల్ యాదవ్ తెలిపారు. రాష్ట్ర ప్రజలు గుర్తించి రాబోయే రోజులలో బిఆర్ఎస్ పార్టీకి మద్దతు పలికి అభివృద్ధిని మరింత చేసేందుకు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. అనంతరం వివిధ పార్టీల నుండి వచ్చివారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రైతు సమన్వయ మండల అధ్యక్షుడు పద్మ నరసింహ ,సర్పంచ్ స్వప్న భాస్కర్ రెడ్డి, చుక్కాపూర్ సర్పంచ్ దాసరి కిష్టమ్మ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, ఎంపిటిసి వందన శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ వరలక్ష్మీ, రామాంజనేయులు, డైరెక్టర్ వెంకట్ రెడ్డి, నూకం శేఖర్, నాయకులు, తదితరులు ఉన్నారు.

# గద్దర్‌కు కన్నీటీ వీడ్కోలు

**- అంత్యక్రియలకు భారీగా తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, అభిమానులు**



గద్దర్‌కు నివాళులర్పిస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు

**షాద్‌నగర్, ఆగస్టు 7, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష కోసం తన అక్షరాలు జోడించి ఎన్నో విప్లవ పాటలను రచించి గజ్జ కట్టి ఆడుతూ పాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు గొంతుకగా నిలిచిన గద్దర్ మరణ విని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ తీవ్ర మనస్థాపం చెందారు. సోమవారం గద్దర్ అంత్యక్రియకు వీర్లపల్లి శంకర్ తన కాంగ్రెస్ సైన్యంతో కలిసి వెళ్లి ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... గద్దర్ చేసిన సేవలను కొనియాడారు. ఇటీవల కాలంలో షాద్‌నగర్ నియోజకవర్గంలోని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ వద్ద జరిగిన సమావేశానికి హాజరైన గద్దర్ ఎన్నో విలువైన సూచనలు సలహాలు అందజేశారని, ఆయన సలహాలను తప్పక పాటిస్తామని ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ గుర్తు చేసుకున్నారు. గద్దర్ పాటలతో మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందని పీడిత, తాడిత ప్రజల పక్షాన నిలిచి గద్దర్ గలమై వినిపించారని వీర్లపల్లి గద్దర్‌ను స్మరించుకున్నారు. గద్దర్ అన్నతో వ్యక్తిగతంగా తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందని నాలాంటి వారికి ఉద్యమ స్ఫూర్తిని నింపిన కవి, కళాకారుడు ఆయన అని శంకర్ కొనియాడారు. గద్దర్ అంత్యక్రియాలకు తరలి వెళ్లిన వారిలో స్థానిక నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సీతారాం, సుదర్శన్, ముబారక్ తదితరులు ఉన్నారు.



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మన్నెగూడలోని బిఎంఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన చేనేత సంబరాల్లో రాష్ట్ర మంత్రి కేటీఆర్‌ను స్వాగతిస్తున్న స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

## అధికారుల పనితీరుపై ఎంపిపి ఆగ్రహం

**దౌల్తాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్తః**
ప్రజా సమస్యలపై చర్చించేందుకు ప్రతీ మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశాన్ని సోమవారం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపిస్తుండగా ఎంపీపీ అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రతన్‌లాల్ మాట్లాడుతూ మాటూర్, చంద్రకల్, దేవరఫస్లాబాద్ గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్‌లను త్వరలో త్వరలో నిర్మించుకోవాలని ఆయా గ్రామాల సర్పంచ్‌లతో తెలిపారు. ఈజీఎస్ పనుల్లో భాగంగా 52 శాతం పనులు పూర్తయ్యాయని ఏపీవో రజనీకాంత్ తెలిపారు. నూతన రేషన్ కార్డులకు సంబంధించి ఈర్లపల్లి సర్పర్ సాయిలు, ఊరగుంట తండా సర్పంచ్ రెడ్యానాయక్ డిప్యూటి తహసీల్దార్ చాంద్‌పాష దృష్టికి తీసుకువెళ్లారు. గుండెపల్లి గ్రామ పాఠశాలలో సామాగ్రి వేస్తున్నారని సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి సమావేశంలో సభ్యుల దృష్టికి తీసుకువెళ్లారు. విద్యుత్‌కు సంబంధించిన అంశంపై అధికారుల పనితీరుపై సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ జోక్యం చేసుకొని మండలంలో మిషన్ భగీరథ తాగునీటి పైపులైన్‌ల లీకేజీలు మరమ్మతులు చేయాలని అధికారులతో తెలిపారు. మండల వ్యవసాయ శాఖ అధికారిణి లావణ్య ప్రజాప్రతినిధులకు సరైన సమాచారం ఇవ్వడం లేదని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో జడ్పీటీసీ కోట్ల మహిపాల్, ఎంపీడీవో తిరుమల స్వామి, ఎంపీవో రవీందర్, అంగన్‌వాడీ ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు పార్వతిదేవి, మంజుల, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.


## చదువు ఇష్టం లేక... ఎవరికి చెప్పుకోలేక ఆత్మహత్య

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త:**
చదువు కొవడం ఇష్టంలేక...ఎవరికి చెప్పుకోలేక విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మృతుని కుటుంబ తెలిపిన వివరాల ప్రకారం...హస్తినపూర్‌కు చెందిన నేనావత్ వాసు (20) ఇటీవలే డిప్లమా పూర్తి చేశాడు. పై చదువులు చదవడం ఇష్టంలేక మనోవేదనకు గురై ఆదివారం సాయంత్రం మిత్రున్ని కలువడానికి వెళ్తున్నానని తల్లిదండ్రులకు చెప్పి ఇంట్లో నుండి బయటికి వెళ్ళాడు. రాత్రి కావస్తున్నా తీరిగి రాకపోవడంతో ఇంటి పసర ప్రాంతాల్లో వెతికారు. సోమవారం సాయంత్రం ఇబ్రహీంపట్నం చిన్న చెరువులో శవమై తేలాడు. దీంతో ఆ పరిసర ప్రాంతాలు మృతుని కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. ఇబ్రహీంపట్నం పోలీసులకు సమాచరం అందడంతో వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మున్సిపల్ సిబ్బంది సహాయంతో చెరువులో నుంచి మృతదేహాన్ని వెలికితీశారు. మృతదేహాన్ని ఇబ్రహీంపట్నం మార్చురీకి తరలించారు. మృతుని సోదరుడు నేనావత్ శేషు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## షాపింగ్ మాల్‌లో చోరీ-నగదు, దుస్తులు అపహరణ

**-పోలీసుల గస్తీ లోపం దొంగలకు వరం -చోరీ ఘనటపై కేసు నమోదు- క్లూస్‌టీం దర్యాప్తు**

**కొడంగల్, అగష్టు 7ప్రభాతవార్త :** కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో సర్కిల్ కార్యాలయంలో పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై, ఏఎస్సైలతో పాటు అవసరపడే సిబ్బంది ఉన్నా గస్తీ లోపం కారణంగా దొంగలు తమ చేతికి సునాయసంగా పనిచెప్పు పోలీసులకు సవాల్ విసురుతున్నారు. కొడంగల్ పట్టణంలోని ప్రధాన చౌరస్తా సమీపంలో తాండూర్-మహబుబ్ నగర్ జాతీయ రహదారి పక్కనే ఉన్న షాపింగ్‌మాల్‌లో ఆదివారం రాత్రి దొంగలు యధేచ్ఛగా షెట్టర్‌ను తొలగించి సీసీ కెమెరాలను ధ్వంసం నగదుతో పాటు షాపులోని వస్త్రాలను ఎత్తుకెళ్ళడం పట్ల పట్టణవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఒకేరోజు కొడంగల్ పాటు మండల పరిధిలోని రుద్రారం గ్రామంలోను చోరీ ఘటన చోటుచేసుకోవడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. సంఘటనకు సంభందించి బాధితుడి కథనం మేరకు వివరాల్లోకి వెళితే..బొంరాస్‌పేట్ మండలంలోని రేగడిమైలారంకు చెందిన కుమ్మరి కాశప్ప, కొడంగల్‌కు చెందిన కుమ్మరి బుగ్గప్పలు గత 4 సంవత్సరాలుగా పట్టణంలోని తాండూర్ ప్రధాన రహదారి పక్కనే శాలివాహన షాపింగ్ మాల్ వస్త్రాల దుకాణ వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఆదివారం సాయంత్రం యధావిధిగా షాపుకు తాళం వెసి ఇంటికి వెళ్ళిపోయారు. రోజు మాదిరిగానే సోమవారం ఉదయం 9గంటల ప్రాంతంలో షాపు పక్కనే గల ఓ హోటల్ యజమాని సమాచారం మేరకు షాపు దగ్గరకు వెళ్ళి చూడగా షెట్టర్‌ను పైకి లేపి ఉండడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించడం జరిగిందన్నారు. అనంతరం పోలీసులు అక్కడికి చేరుకొని సీసీ కెమెరాలను పరిశీలించగా ఇద్దరు దొంగలు సీసీ కెమెరాలో కనిపించడం జరిగిందన్నారు. షాపు కౌంటర్ విరగొట్టిన దొంగలు అందులో ఉన్న రూ.1,60,000 నగదుతో పాటు రూ.30వేల విలువ చేసే బట్టలను దొంగలు ఎత్తు కెళ్ళినట్లు బాధితుడు తెలిపారు. వాటితో పాటు చెక్ బుక్‌ను సైతం దొంగలు ఎత్తుకెళ్ళారని తెలిపారు. ఇదేవిషయమై పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు తెలిపారు. ఇదిలావుండగా చోరీ సంఘటనపై జిల్లా క్లూస్‌టీం బృంధం సోమవారం సాయంత్రం సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సీసీ ఫుటేజ్‌ను పరిశీలించిన అనంతరం రుద్రారంలో జరిగిన చోరీ సంఘటనపై దర్యాప్తు చేపట్టారు.



కొడంగల్‌లో బట్టల షాపు షట్టర్‌ను పైకి తీసిన దొంగలు

## గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి దరఖాస్తుల స్వీకరణ : డిఐఇఒ కిషన్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 7, ప్రభాతవార్త**
జిల్లాలోని వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అదనంగ చేర్చిన 6ఒకేషనల్ పోస్టులకు అతిథి అధ్యాపకుల నియామకానాకి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ఇంటర్ విద్యా అధికారి జి. కిషన్ పేర్కొన్నారు. గెస్ట్ ఫ్యాకల్టీ నియామకానికి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సి.టి. పి.ఎస్.టి.టి.కంప్యూటర్ సైన్స్, ఇ.టి.ఎం.ఎల్.టి, ఎంపిహెచ్‌డబ్ల్యు(ఫిమెల్) ఆరు సబ్జెక్టులలో బోధించటానికి సంబంధించిన సబ్జెక్టులలో బిటెక్, బిఇలో 50శాతం మార్కులతో ఉత్తీర్ణత కలిగి ఉండాలన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 9వ తేదీలోపు డిఐఇఒ మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కార్యాలయంలో టెన్త్, ఇంటర్ , డిగ్రీ సర్టిఫికెట్ల జిరాక్స్ జతపరిచి ధరఖాస్తులు సమర్పించాలని జిల్లా డిఐఇఒ జి.కిషన్ సూచించారు.

## మోకిల పిఎస్‌ను సందర్శించిన అదనపు డిసిపి

**శంకర్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**
రాజేంద్రనగర్ అదనపు డిసిపి సాధన రష్మి పెరుమాల్ మోకిల పోలీస్ స్టేషన్‌ను సోమవారం సందర్శించారు. స్టేషన్‌లోని రికార్డులను తనిఖీ చేసి, అక్కడ ఉన్న సిబ్బందితో కలిసి మాట్లాడారు. సిసిటివిలను సమర్థవంతంగా ఏర్పాటు చేసి వినియోగించాలని, రానున్న ఎన్నికల సంబంధిత అంశాలపై మాట్లాడారు. ఈ సందర్శనలో నార్సింగ్ ఏసిపి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారని మోకిల ఇన్‌స్పెక్టర్ నరేష్ తెలిపారు.



మోకిల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన రాజేంద్రనగర్ అదనపు డిసిపి సాధన రష్మి పెరుమాల్

## ఎన్‌ఎఫ్‌సీనగర్-అంకుషాపూర్ రోడ్డుపై నిర్లక్ష్యం

**-కొన్నిరోజులకే వర్షానికి దెబ్బతిన్న రోడ్డు**
**-బిటీ రోడ్డు నాణ్యతపై విమర్శలు**



ఎన్‌ఎఫ్‌సీనగర్ వద్ద దెబ్బతిన్న జడ్పీలింక్ రోడ్డు

**ఘట్‌కేసర్, ఆగష్టు 7, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్ నుంచి అంకుశాపూర్ వరకు వేస్తున్న బీటీ రోడ్డు పనుల్లో నాణ్యత లోపిస్తుందనే విమర్శలు వస్తున్నాయి. ఎంఆర్ఆర్ నిధులు రూ.60 లక్షలతో రెండు గ్రామాల మధ్య లింకు రోడ్డును అభివృద్ధి చేసే పనులను అధికారులు చేపట్టారు. ఈరోడ్డు గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మతులకు నోచుకోక అధ్వాన్నంగా మారగా ఎట్టకేలకు అధికారులు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి జిల్లా పరిషత్ నుంచి రోడ్డును వేస్తున్నారు. కంకర వేసి కొన్ని రోజులు వదిలేసిన కాంట్రాక్టర్ ఇటీవల సగం దూరం వరకు బీటీ వేయగా ఇటీవల కురిసిన వర్షానికి దెబ్బతిన్నది. ఎన్‌ఎఫ్‌సీనగర్ సెప్టిక్ ట్యాంకు నిండిపోయి మురికినీరు, వరదనీరు చేరి బీటీ రోడ్డుపై ప్రవహించడంతో కొట్టుకుపోయింది. వేసిన కొన్ని రోజులకే బిటి దెబ్బతినడంతో గుంతలు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈరోడ్డులో పలు చోట్ల కల్వర్టులు ఉన్నప్పటికి మరి కొన్ని చోట్ల భారీ వర్షాలకు వరదనీరు రోడ్డుపైకి వస్తుండంతో దెబ్బతింటుంది. కాగా బీటీ రోడ్డు కొద్ది దూరం వేసిన కాంట్రాక్టర్ అంకుషాపూర్ వరకు వేయకుండా మధ్యలోనే వదిలివేశారు. ఈరోడ్డు పనులు నాణ్యతతో పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### అమ్మ పాలు అమృతం కన్నా మిన్న : సర్పంచ్ శ్రీనివాస్

**కందుకూరు, అగస్టు 7, ప్రభాతవార్త:** తల్లి పాలు అమృతం కన్న మేలైనవని బాచుపల్లి సర్పంచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిదిలోని బాచుపల్లి నగ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఐసిడిఎస్ వారి అద్వర్యంలో తల్లిపాల వారోత్స వాలను నిర్వహిచారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతు తల్లి గర్బంనుండి జన్మపొందిన ప్రతి బిడ్డకి పుట్టిన 10 నిమిశాల తరువాత ఖచ్చితంగా తల్లివద్దనుండి వచ్చే ముర్రుపాలను తాగించాలన్నారు. ముర్రుపాలు బిడ్డకు జీవితాంతం అరోగ్యంగా బలిష్టం గా ఉండేలా దోహదం చేస్తాయని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షనకై ప్రభుత్వా లు అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. పోషకాహర లోపాల వలన తల్లి బిడ్డలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని గుర్తించిన పాలక వర్గాలు అంగన్ వాడీ కేంద్రాల ద్వారా పాలు, గుడ్లు, బాలామృతం, పప్పు, వంటి పోషకాహారం అందిస్తుందని వాటిని ప్రతి గర్బిని, బాలింత, చిన్నారి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ విషయంలో ఐసిడిఎస్ సిబ్బంది ప్రత్యేక చొరవచూపాలని ప్రజలలో అవగాహన పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ యాదమ్మ, స్తానిక పాఠ శాల ప్రధానోపాద్యాయులు రామకృష్ణారెడ్డి, వర్కర్‌లు మంజుల, మహిళలు పాల్గొన్నారు.

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**యాచారం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** యాచారం ఇండస్ట్రియల్ పరిధిలోని 11 కెవి ఫీడర్ మరమ్మత్తులు, విద్యుత్ తీగలకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమం కారణంగా నేడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సందీప్‌కుమార్ తెలిపారు. యాచారం ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో ఉన్న నక్కగుట్ట తండా, రైస్ మిల్లులు, ఫంక్షన్ హాల్స్, ఫౌల్ట్రీ ఫామ్స్, యాచారం గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ట్రాన్స్‌కో సిబ్బందికి సహకరించాలని కోరారు.

## తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటివి



తల్లి పాల వారోత్సవంలో మాట్లాడుతున్న ఎంపిపి కొప్పు సుకన్యభాష

**యాచారం, ఆగస్టు 7 ప్రభాతవార్త**

తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటివని ఎంపిపి కొప్పు సుకన్య భాష అన్నారు. తల్లిపాల వారోత్స వాల్లో భాగంగా సోమవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మండల వైద్యాధికారి విజయ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. తల్లి పాలు ఎంతో శ్రేష్టమైనవని, మంచి పోషకాహారాలు తీసుకుని తన పాలు బిడ్డకు ఇస్తే వాటి వల్ల బిడ్డ ఎంతో ఆరోగ్యంగా ఉండి బిడ్డ ఎదుగుదలకు ఉపయోగపడుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంజమ్మ, లక్ష్మి, నర్సులు పారిజాత, ఆశా వర్కర్లు పాల్గొన్నారు. అదే విధంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో తల్లి పాల వారోత్స వాల్లో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొప్పు సుకన్య భాష, పిహెచ్‌సి వైద్యాధికారి రాజ్యలక్ష్మిలు పాల్గొని తల్లి పాల ప్రాముఖ్యత, విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ విజయ, ఐసిడిఎస్ సూపరింటెండెంట్ అరుణ, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

### ముత్యాలమ్మ దేవాలయ కమిటీ ఎన్నిక



శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ దేవాలయ కమిటీ నూతన కార్యవర్గం

**యాచారం, ఆగస్టు 7 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి దేవాలయ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా భూతరాజు అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా భీముడు, ఉపాధ్యక్షులుగా గణేష్, లక్ష్మణ్, సహాయ కార్యదర్శులుగా శంకర్, కోశాధికారిగా శివలింగంలతో పాటు 13 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన కార్యవర్గ సభ్యులు తెలిపారు.

### ఎస్సై ఉద్యోగాలకు ఎంపికైన కొడంగల్ యువత

**కొడంగల్/బొంరాస్‌పేట్, అగష్టు 7ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవలే జరిగిన ఎస్సై పరీక్షల ఫలితాల్లో కొడంగల్, బొంరాస్‌పేట్. దౌల్తాబాద్, దుద్యాల మండలాలకు చెందిన యువత అర్హత సాధించారు. కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని పాతకొడంగల్‌కు చెందిన గొల్ల అశోక్ పరీక్షా ఫలితాల్లో రాణిండంతో పాటు టేకుల్‌కోడ్‌కు చెందిన విశ్రాంత ఆర్మీ జవాన్ ఎ.మహేందర్‌రెడ్డి, దౌల్తాబాద్ మండలం బాలంపేట్‌కు చెందిన ఈడ్గీ శ్వేత, అలాగే బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల్లోని దుద్యాల, చౌదర్ పల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు యువకులు బందెప్ప, అంబుదాస్‌లు ఎస్సై ఉద్యోగాలకు ఎంపికైయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి వారిని సన్మానించారు

## తల్లిపాలు అమృతంతో సమానం

**పెద్దెముల్ అగష్టు 7ప్రభాతవార్త**

తల్లిపాటు బిడ్డకు అమృతంతో సమానమని అంగన్‌వాడీ టీచర్‌లు లక్ష్మి, భారతీలు అన్నారు. తల్లిపాల వారోత్స వాలను సోమవారం పెద్దెముల్ మండలంలోని ముంబాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పుట్టిన బిడ్డకు తల్లిపాలు(ముర్రుపాలు) తాగించడం వల్ల భవిష్యత్తులో బిడ్డ ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుంద న్నారు. పిల్లలకు సరియైన పౌష్టికాహారం లభించేందుకు బాలామృతం అందించాలన్నారు.



హైదరాబాద్‌లో జరగబోయే షఫీ సమీ క్లాసిక్ ఫిట్‌నెస్ ఎక్స్‌పో గురించి సోమవారం హైదరాబాద్‌లోని మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఛాంబర్‌లో పలువురు కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ అథ్లెట్ల భవిష్యత్తు గురించి మరియు తెలంగాణలోని హైదరాబాద్‌లో వారి 6వ ప్రదర్శనతో తమ కేరీర్‌లో మరింత ముందుకు వెళ్లేందుకు ఉపయోగించే ప్లాట్‌ఫారమ్ గురించి మంత్రితో చర్చించారు. అనంతరం మంత్రిని సన్మానించారు. మంత్రి కలిసిన వారిలో షఫీ సమీ, మహమ్మద్ ఇమ్రాన్, కాశీవిశ్వనాథ్ కట్ట, అబ్దుల్లా హబ్బాని, తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేట మండల కార్యాలయం, పెద్ద చెరువు వద్ద రాజీవ్‌రహదారిన గ్రామపంచాయతీ వర్కర్స్ సమ్మెలో భాగంగ రాస్తారోకో చేసి ఆందోళన వ్యక్తం చేసిన దృశ్యం



వంటావార్పు నిర్వహిస్తున్న పంచాయతీ కార్మికులు



సాగర్ రహదారిపై రాస్తారోకో చేస్తున్న పంచాయితీ కార్మికులు



జిపి కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న మాజీ వైస్ ఎంపిపి శ్రీమన్నారాయణ

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**శామీర్‌పేట మండలంలో..**

**శామీర్‌పేట, ఆగస్టు 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రొడ్డెక్కి నిరసన తెలియజేసి రాజీవ్‌రహదారిన రాస్తారోకో చేశారు. సోమవారం శామీర్‌పేట మండల కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ వర్కర్స్ సమ్మెలో ఉంటూ నిరసనలు తెలుపుతూ మండల కార్యాలయం పక్కనే, శామీర్‌పేట పెద్ద చెరువు పక్కనే ఉన్న రాజీవ్‌రహదారికి ఒకేసారి గ్రామపంచాయతీ వర్కర్స్ చేరుకుని రాస్తారోకో చేసి ఆందోళన వ్యక్తం చేశారు. రాజీవ్‌రహదారిన గ్రామపంచాయతీ వర్కర్స్ రాస్తారోకోకు దిగారని వాహనాలు స్థంభించాయన్న సమచారంతో శామీర్‌పేట మండల కార్యాలయానికి వెంటనే పోలీసులు చేరుకుని కొంత సేపటికి ఎట్టకేలకు వారిని రాస్తారోకో నుంచి తప్పించారు. పోలీసులు గ్రామపంచాయతీ వర్కర్స్‌ను రాస్తారోకో నుంచి తప్పించి రోడ్డును క్లియర్ చేశారు. ఈ సందర్భంగ గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు పాల్గొని వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగ పలువురు నాయకులు పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించటంలో మొండివైఖరిని అవలంభిస్తుందని అన్నాఉ. నెలరోజులు కావస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవటం దారుణమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్ విధుల నుంచి సమ్మెలోకి దిగి నెల రోజులకు సమీపిస్తున్నప్పటికీ ఇంత వరకు సమస్యలను పరిష్కరించటానికి చర్చలు జరపకపోవటం, ప్రభుత్వం స్పందించకపోవటం దారుణమని కార్మిక నాయకులు పలువురు విమర్శించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ వర్కర్స్ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. గ్రామపంచాయతీ వర్కర్స్ రోజువారీ నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తున్నా పట్టించుకోకపోవటం అన్యాయమని అన్నారు. గ్రామాల్లో పారిశుద్యం అమలు చేయటంలో గ్రామపంచాయతీ వర్కర్స్ కీలకంగ ఉన్నా సమస్యలు పరిష్కరించటంలో మాత్రం పట్టించుకోకపోవటం దారుణమన్నారు. ఇకనైనా గ్రామపంచాయతీ వర్కర్స్‌కు కనీస వేతనాలు అందించాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు, అలవెన్సులు అందించాలని, రెగ్యులర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు, ఐఎఫ్‌టియు, సిఐటియు, ఎఐఎఫ్‌టియు పలువురు కార్మిక నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

**షాబాద్ మండలంలో**

**షాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** షాబాద్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు వంటావార్పు, రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ కార్మికుల 34వ రోజు రాస్తారోకో నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో దాదాపు 20 మంది ఎమ్మెల్యేలు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై మాట్లాడిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని జీవోను విడుదల చేయలేరు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై జీవో విడుదల చేసేవంతవరకు సమ్మె కొనసాగుతుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తూ ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు రవి, యాదయ్య, యాదమ్మ, స్వరూప, కవిత, బాబయ్య, రత్నమ్మ, పగులయ్య ఉన్నారు.

**ఇబ్రహీంపట్నం మండలంలో...**

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త:** గ్రామ పంచాయితీ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని 33 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడతో సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని సాగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ముందుగా ఇబ్రహీంపట్నం తహసీల్దార్ కార్యాలయం నుండి బస్టాప్ వరకు ర్యాలి నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు బుగ్గరాములు, పోచమోని కృష్ణ మాట్లాడుతూ పంచాయితీ కార్మికుల చేపట్టిన సమ్మె 33వ రోజుకు చేరడంతో జెఎస్సి రాష్ట్ర కమిటీ పిలుపు వేరకు రాస్తారోకో నిర్వహించినట్లు చెప్పారు. పంచాయితీ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు వర్తిస్తున్న 11వ పిఆర్సి ప్రకరం పంచాయితీ కార్మికులకు వేతనంతో పాటు పిఎఫ్, ఇఎస్ఐ, ఉద్యోగ భద్రత, వారంతపు సెలవులతోపాటు, జాతీయ, అంతర్జాతీయ సెలవులు కూడ ఇవ్వాలని డిమాండ్ చేశారు. తక్షణమే పంచాయితీ కార్మికులు సమ్మె విరమించేవిదంగా జెఎస్సి నేతలతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలి అన్నారు. లేనియడల శాంతియుతంగా చేస్తున్న సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయితీ యూనియన్ జిల్లా కోశాధికారి దేవదాస్, భాస్కర్, ఖాజాపాషా, రవి, జంగయ్య, శంకరయ్య, సురేష్, కిషన్, చంద్రయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**యాచారం మండలంలో...**

**యాచారం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా జిపి కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె 33వ రోజుకు చేరింది. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు మాజీ వైస్ ఎంపిపి శ్రీమన్నారాయణ, సిఐటియు మండల కన్వీనర్ చందునాయక్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయితీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం కనీస వేతనం రూ. 19500 ఇవ్వాలని, అర్హులైన జిపి కార్మికులను పంచాయితీయ కార్యదర్శులుగా గుర్తించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు పీఎఫ్. ఈఎస్ఐ. ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం తక్షణమే జెఎసి నాయకులతో చర్చించి సమ్మె విరమణకు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు తావునాయక్, బోడ కృష్ణ, రాము, పరమేష్, కృష్ణ, లాలయ్య, జంగయ్య, శరణం బుగ్గ రాములు, మైసయ్య, కవిత, సుజాతపంచాయితీ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజాగాయకుడు గద్దర్‌కు విప్లవోద్యమ జోహార్లు



శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాగాయకుడు గద్దర్ మృతిపట్ల ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, పాల్గొన్న తదితరులు



నాగారం మున్సిపల్ పరిధిలో గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**శామీర్‌పేట, ఆగస్టు 7, ప్రభాతవార్త**

ప్రజాగాయకుడు, కామ్రేడ్ గద్దర్ మృతిపట్ల మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి విప్లవోద్యమ జోహార్లు అర్పించారు. సోమవారం శామీర్‌పేట నుంచి అల్వాల్‌లోని గద్దర్ నివాసం వద్దకు చేరుకుని అంత్యక్రియల సందర్భంగ ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొని ప్రగాఢ సంతాపంను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలు గౌడ్ మాట్లాడుతూ ప్రజాగాయకుడు గద్దర్ ఉద్యమకారునిగా తన ఆటపాటలతో ఎన్నో ప్రజా ఉద్యమాలకు ఊపిరిపోశారన్నారు. సమాజాన్ని తనదైన శైలిలో ప్రజలను ప్రభావితం చేసిన ప్రముఖ కమ్యూనిస్టు వాధి అని గద్దర్ మృతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని ఆయన అన్నారు. ఆయనతో పాటు పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

**..ప్రజాగాయకుడు గద్దర్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం..ఎంపిపి**

శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రజాగాయకుడు గద్దర్ మృతిపట్ల ఆయన చిత్రపటానికి శామీర్‌పేట ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు పూలమాల వేసి ప్రగాడ సంతాపం వ్యక్తం చేస్తూ నివాళులు అర్పించారు. సోమవారం శామీర్‌పేట ఎంపిడిఓ కార్యాలయంలోని ఎంపిపి ఛాంబర్‌లో ఆమె గద్దర్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ప్రజాగాయకులు గద్దర్ మృతి తెలంగాణకు తీరని లోటని అన్నారు. పేదల పక్షాన పోరాటాలు సాగించిన ప్రజా నాయకులు అని ఆమె అన్నారు. గద్దర్ మృతిపట్ల ఆమె ప్రగాఢ సంతాపంను తెలియజేశారు. ప్రజా కవిగ, గాయకునిగా, ఉద్యమకారునిగ రాణించి గద్దర్ పాడిన ఆట పాటలు ప్రజల్లో చిరస్థాయిలో ఉంటాయని ఎంపిపి ఎల్లుబాయిబాబు అన్నారు. దీనిలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**కీసర మండలంలో..**

**కీసర, ఆగస్టు7, ప్రభాతవార్తః** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 9,20 వార్డులో ప్రజా గాయకుడు గద్దర్ చిత్ర పటానికి మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సోమవారం పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తన పాటల ద్వారా అన్ని వర్గాల ప్రజలను చైతన్య పరిచాడన్నారు. గద్దర్ ఒక ప్రాంతానికి చెందిన వాడు కాదని ప్రపంచ వ్యాప్తంగా ప్రభావం చూపిన యోధుడని, కవులు, కళాకారులు ఆయన సేవలను కొనియాడారు. ఇన్నాళ్లు గద్దర్ బ్రతకడానికి కారణం ప్రజల మీద ఉన్న ప్రేమే నన్నారు. ఆయుధం అంటే ఆలోచన, ఆయుధం అంటే పాట అంతే కాదు ఈ తరం పిల్లలకు గద్దర్ గురించి తప్పకుండా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, వివిధ కాలనీల అధ్యక్షులు కమ్మంపాటి యాకయ్య, సత్యంరాజు, చిందం నర్సింహ్మ, అబ్బోజు రాం సుదాకర్, వంగ చంద్రయ్య, గంట శ్రీకాంత్, విజయ్, లక్ష్మణ్, ఉదయమ్మ, అలివేలు, శ్రీనివాస్‌రావు, హసన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

### అన్నోజిగూడలో గద్దర్‌కు ఘన నివాళులు

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజా కవి గాయకుడు గద్దర్ మరణం తీరనిలోటని మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలోని భూగర్బవంతెన వద్ద గద్దర్ ఆకాల మరణం పట్ల సోమవారం చిత్రపటానికి పూలమాల వేసి నివాళుర్పించారు. గద్దర్ మృతి పట్ల రెండు నిముషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా కవి, విప్లవ గాయకుడి మరణం తెలంగాణ సమాజాన్ని తీవ్ర ద్భింత్రికి గురిచేసిందని నేతలు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, మున్సిపల్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శేఖర్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొంతం శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భూమి వివాదంలో ఇరువర్గాల ఘర్షణలు

### -30 మందిపై కేసు నమోదు

**దోమ. ఆగష్టు 7 ప్రభాతవార్త :** మండల పరిదిలోని గుండాల్ గ్రామములో భూమి వివాదంలో ఇరువర్గాలు ఘర్షణ పడ్డారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామములోని 214 సర్వే నంబరులో ప్రభుత్వ శిక్కం భూమి ఉన్నది. ఇట్టి భూమిలో గ్రామానికి చెందిన రెడ్డి వర్గం వ్యక్తులు వారి తాత ముత్తాల నుండి భూమి సాగు చేస్తున్నందున దోమ తహాసిల్‌దార్ పట్టాలు ఇచ్చారు. ఇదే భూమికి పక్కన ఉన్న ప్రభుత్వ చెరువు శిక్కం భూమి ఉండటముతో గ్రామానికి చెందిన బిసి వర్గం వ్యక్తులు చెరువు శిక్కం సర్వే చేయించారు. దింతో సాగు చేస్తున్న వ్యక్తుల దగ్గర నుండి సుమారుగా రెండు ఎకరాల భూమి చెరువు శిక్కంలోకి వచ్చింది. సర్వే చేయగా వచ్చిన భూమి విడువాలని బిసి వర్గం వారు, మాతాతల నుండి సాగు చేస్తు వచ్చిన భూమి మేము విడువం అంటు రెడ్డి వర్గానికి చెందిన పట్టు బట్టడంతో ఇరువర్గాల్లో గొడవలు ప్రారంభం అయ్యా యి. ఈ విషయంపై ఆదివారం నాడు ఇరువర్గాల వారు పొలం దగ్గర కర్రలతో దాడులు చేసుకొ గ రక్త గాయాలు జరిగాయి. ఈ విషయంపై ఇరుర్గాలవారు దోమ పోలిస్టేషన్‌లో పిర్యాదు చేయగా ఇరువర్గాల వారు 30 మందిపై కేసు నమోదు చేయడం జరిగిందని దోమ ఎస్ఐ రవిగౌడ్ తెలిపారు.

### వైయస్ఆర్ ట్రస్టు సేవలు రాజకీయాలతో పోల్చవద్దు: ఎంపిపి సుదర్శన్ రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 7, ప్రభాతవార్త:**



వాటర్ ఫీల్టర్‌ప్లాంటును ప్రారంభిస్తున్న డీఆర్‌డీఏ పద్మజారాణి, ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి తదితరులు.

వైయస్ఆర్ ట్రస్టు సేవలు రాజకీయాలతో పోల్చవద్దని ఎంపీపీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్‌లో ఎంపీపీ సతీమణి స్వర్గీయ సంగీత రెడ్డి 7 వ వర్ధంతి సందర్భంగా వైయస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫీల్టర్‌ప్లాంటును సోమవారం డీఆర్‌డీఏ పద్మజారాణి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వైయస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో గ్రామంతో పాటు మండలంలో సేవా కార్యక్ర మాలు కొనసాగుతాయని అన్నారు. కరోనా మహమ్మారి సమయంలో తమ ట్రస్టు ఆధ్వర్యంలో చేసిన సేవలు మరువరానివని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై. కావేరి, మాజీ ఎంపీటీసీ వై. లక్ష్మారెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ పోచిరెడ్డి, నాయకులు వై. మశ్చేందర్ రెడ్డి, కొమ్మిడి దామోదర్ రెడ్డి, కొత్త బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

### ప్రిన్‌స్టన్ కళాశాలలో అక్రమ నిర్మాణం కూల్చివేత

**-అనుమతిలేని కట్టడాలపై చర్యలు: డీపీఓ**



చౌదరిగూడలో అక్రమంగా నిర్మించిన భవనాన్ని కూల్చివేయిస్తున్న డీపీఓ రమణామూర్తి

**ఘట్‌కేసర్, ఆగస్టు 7, ప్రభాతవార్త:** హెచ్‌ఎండిఏ, గ్రామపంచాయతీ నుంచి అనుమతి లేకుండా నిర్మాణాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని మేడ్చల్ డీపీఓ రమణామూర్తి హెచ్చరించారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ పంచాయతీ పరిధి సర్వేనంబర్లు 759, 760లలోని ప్రిన్‌స్టన్ కళాశాలలో అనుమతి లేకుండా భవనం నిర్మిస్తుండగా అధికారులు కూల్చివేశారు. సోమవారం ఉదయమే మేడ్చల్ డీపీఓ రమణామూర్తి ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది జేసీబీతో కళాశాల వద్దకు చేరుకున్నారు. పంచాయతీ పరిధిలో ఇటీవల అనుమతి లేని నిర్మాణాలను అధికారులు గుర్తించారు. విజయ్‌పురికాలనీలోని ప్రిన్‌స్టన్ కళాశాలలో అనుమతి లేకుండా భారీ నిర్మాణం చేస్తున్నట్లు సమాచారం రావడంతో అధికారులు కూల్చివేశారు. పంచాయతీ పరిధిలో పలుచోట్ల పాత తేదీలతో అనుమతి తీసుకున్నట్లు చూపించి భవనాలు, షెడ్లు నిర్మాణం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఈసందర్భంగా డీపీఓ రమణామూర్తి మాట్లాడుతూ అనుమతి లేకుండా ఇష్టానుసారంగా కట్టడాలు చేస్తే నిర్మాణదారులపై చర్యలు తీసుకుంటామని, హెచ్‌ఎండిఏ, గ్రామపంచాయతీల ఆదాయానికి గండిగడుతూ అక్రమ నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధం అన్నారు. పలు కాలనీల్లో ఇటీవల నిర్మాణం చేసి పాత తేదీలలో అనుమతులను పొందినట్లు తమకు ఫిర్యాదులు వస్తున్నాయని వాటిని గుర్తించి చర్యలు చేపడుతామని ఆయన స్పష్టం చేశారు. కూల్చివేతలో మేడ్చల్ డిఎల్‌పిఓ స్మిత, ఘట్‌కేసర్ ఎంపిఓ నందకిషోర్, పంచాయతీ కార్యదర్శులు శశికుమార్, వేణుగోపాల్‌రెడ్డి, మల్లారెడ్డి, నరేశ్, శ్రీనివాస్, బిల్‌కలెక్టర్లు పాల్గొన్నారు.

### భార్య మెడపై కత్తితో దాడి చేసిన భర్త

**శామీర్‌పేట, ఆగస్టు 7, ప్రభాతవార్త :** శామీర్‌పేట గ్రామంలో భార్య భర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడి భార్య మెడపై కూరగాయల కత్తితో భర్త దాడి చేసి హత్యా యత్నం చేసిన సంఘటన చోటుచేసుకుంది. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం శామీర్‌పేట గ్రామానికి చెందిన వేరిచెర్ల సురేందర్‌రావు (34) గత ఎనిమిది సంవత్సరాల క్రితం నందు అనే అమ్మాయితో వివాహం జరిగినట్లు తెలిపారు. వీరికి ముగ్గురు సంతానం ఉండగ వీరిలో ఇద్దరు మగపిల్లలు, ఒక పాప ఉన్నట్లు తెలిపారు. అయితే వివాహం జరిగిన రెండు సంవత్సరాల నుంచే వీరిద్దరి మధ్య మనస్పర్ధలు వచ్చినట్లు వివరించారు. అయితే గొడవ జరిగినపుడు వాళ్ల అన్న అయిన మనోజ్ నివాసం ఉండే పెద్దమ్మకాలనీకి ఆమె వెళ్లెదన్నారు. అయితే వాళ్ల పెద్దలు నచ్చచెప్పి తిరిగి ఇంటికి పంపేవారని అన్నారు. అయితే ఈనెల 4న తన భార్య ఎవరితో ఫోన్లో మాట్లాడుతుందని అనే అనుమానంతో సురేందర్‌రావు తన భార్యను కొట్టటంతో వాల్ల అన్న ఇంటికి ఆమె వెళ్లినట్లు తెలిపారు. దాంతో సురేందర్‌రావు తన భార్యపై అనుమానం ఎక్కువై ఎలాగైనా చంపాలని తన అల్లుడు అయిన అవినాశ్‌తో కలిసి ఈ నెల 6న రాత్రి సుమారు 12గంటల సమయంలో పెద్దమ్మకాలనీకి వెళ్లి తన భార్యతో గొడవ పెట్టుకుని తన వెంట తెచ్చుకున్న కూరగాయల కత్తితో తన భార్య మెడను కోసినట్లు సమాచారం అందుకున్న పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం నందు పరిస్థితి నిలకడగా ఉందని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నట్లు డాక్టర్లు తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితున్ని అరెస్ట్ చేసి శామీర్‌పేట పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### శ్మశాన వాటిక పనులు పూర్తి చేయాలని వినతి



జిల్లా అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**కీసర, ఆగస్టు7, ప్రభాతవార్తః**

స్మశాన వాటిక పనులు పూర్తి చేయాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. సోమవారం మేడ్చల్ కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో నాగారం వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, రాంపల్లిలోని స్మశాన వాటిక పనులు మద్యలోనే ఆగిపోయాయని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పనుల్లో నాణ్యత పాటించాలి



రోడ్డు వెడల్పు పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ తుంగ ధర్మేందర్

**కీసర, ఆగస్టు7, ప్రభాతవార్తః**

పనుల్లో నాణ్యత పాటించాలని సర్పంచ్ తుంగ ధర్మేందర్ అన్నారు. సోమవారం చీర్యాల గ్రామ పంచాయతీ పరిధిలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చొరవతో చీర్యాల ఎక్స్ రోడ్ నుండి గీతాంజలి కాలేజీ వరకు రోడ్డుకు ఇరువైపులా ఫీట్ వెడల్పు, రోడ్డు మధ్యలో లైట్లు వేస్తున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి తన సొంత నిధులతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎన్ని జన్మల పుణ్యం చేసుకుంటే తప్ప ఇలాంటి మంత్రి దొరకదన్నారు. గ్రామ ప్రజల తరపున మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

### పేదరికంతో కానిస్టేబుల్ అయి ఎస్ఐగా సాధించాడు

**యాచారం, అగస్టు 7, ప్రభాతవార్త :** కృషి ఉంటే ఎవ్వరైన ఋషులు అవుతారంటే అవుతారనే చెప్పవచ్చని జెనిగ రమేష్ నిరూపించారు. యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన జెనిగ రమేష్ మల్లమ్మఅంజయ్య దంపతులకు చిన్న కూమారుడు. నిరుపేద కుటుంబంలో జన్మించిన రమేష్ ఎంతో కష్టపడి చదివి ఎస్ఐ పరిక్షలో ఉత్తిర్ణత సాధించాడు. ఉన్న కొద్ది భూమి అవసరాల కోసం కుటుంబ సభ్యులు కొద్ది కొద్దిగా అమ్మేసారు. తండ్రి అనారోగ్యంతో చిన్నతనంలో చనిపోయాడు. తల్లి కూలీనాలి చేసి సంపాదించి న దానితో చాలి చాలని అవసరాలను ఎల్లదీస్తు జివనం గడిపాడు. అందరు అటలు అడితే రమేష్ మాత్రం ఎపుడ్డు చదువంటు పుస్తకాల పురుగుల పోద్దస్తానం చదువుతుండేవాడు. చదివింది పూర్తిగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మొదలు పదవతరగతి వరకు అందులోనే చదును అభ్యసించారు. పది తర్వత మంచి మార్కులు సాధించడంతో బాసర ట్రీబుల్ ఐటిలో సీటి సాధించారు. అనంతరం 2019 కానిస్టెబుల్‌గా ఎంపికై శిక్షణ పోంది ఎల్‌బినగర్ సైబర్ క్రైంలో విధులు నిర్వహిస్తు ఎస్ఐ పరిక్షకు హాజరై ఎఆర్ఎస్ఐగా ఎంపికైనారు. గ్రామంలో రమేష్ విజయాన్నికి హర్షం వ్యక్తం చేస్తున్నారు. బంధు మిత్రులు మండల వాసులు రమేష్ విజయం గురించి గోప్పగా చెబుతున్నారు. అన్ని ఉండి ఏమీ సాదించలేని వారికి పేదరికంతో ఎంతో కష్టపడి చదివిన రమేష్ అందరికి అదర్శంగా నిలుస్తున్నాడు.

### సంపన్‌బోల్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**శామీర్‌పేట, ఆగస్టు 7, ప్రభాతవార్త**

జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధిలోని సంపన్‌బోల్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు జగ్గంగూడ గ్రామ సర్పంచు సిహెచ్ విష్ణువర్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. సోమవారం మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడ, సంపన్‌బోల్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. సంపన్‌బోల్‌లోని పీర్ల కొట్టం నుంచి బూససత్యనారాయణ ఇంటి వరకు 10లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు గ్రామ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచుతో పాటు ఉపసర్పంచు బుద్ది శ్రీనివాస్, వార్డుసభ్యులు జహంగీర్, అనిల్‌రెడ్డి, నాయకులు వీరస్వామి, దామోదర్, సురేందర్‌రెడ్డి, ఆగంరెడ్డి, బిక్షపతి, శ్రీహరి, నాగరాజుచారి, ప్రభాకర్‌రెడ్డి, నాజర్, మహేశ్, సంపత్, అజయ్, సాయిబాబు, అశోక్, రాములు, తదితరులు పాల్గొన్నారు.



జగ్గంగూడ గ్రామపంచాయతీ పరిధి సంపన్‌బోల్‌లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన జగ్గంగూడ సర్పంచు విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్గొన్న ఉపసర్పంచు బుద్ది శ్రీనివాస్, పలువురు వార్డుసభ్యులు, నాయకులు, తదితరులు

## అంతర్గత రోడ్లను సుందరంగా తీర్చిదిద్దుతాం



ఆచారి సమక్షంలో ఆదర్శనగర్ కాలనీలో సీసీరోడ్ల పనులను ప్రారంభిస్తున్న రాంపాల్‌నాయక్, దుర్గయ్య

**ఆమనగల్లు, ఆగస్టు7, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలు భాగసామ్యం కావాలని చైర్మన్ నేనావత్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలు అన్నారు. మున్సిపాలిటీ సుందరీకణలో భాగంగా అన్ని వార్డులకు సముచిత ప్రాధాన్యతనిస్తున్నామని, వార్డులోని అవసరమైన చోట సీసీరోడ్ల ఆవశ్యకతను గుర్తించి కాలనీరోడ్లను అభివృద్ధి చేస్తున్నామని వారు తెలిపారు. మున్సిపాలిటీ 11వవార్డులోని ఆదర్శనగర్ కాలనీలో 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.10లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్ల పనులను సోమవారం జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, స్థానిక కౌన్సిలర్ బైకని యాదమ్మశ్రీశైలంయాదవ్‌తో కలిసి వారు ప్రారంభించారు. కాలనీలో పర్యటించిన ఆచారి వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. సమస్యలు తలెత్తినప్పుడు మున్సిపాలిటీ దృష్టికి తీసుకుపోయి పరిష్కరించుకోవాలన్నారు. ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటు లో ఉండాలని సూచించారు. అన్ని వార్డులకు సమాన ప్రాధాన్య తనిస్తూ ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఆచారి సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్, కౌన్సిలర్లు, నాయకులు చెక్కాల లక్ష్మణ్, చెన్నకేశవులు, దుడ్డు కృష్ణయాదవ్, దివ్య శ్రీకాంత్‌సింగ్, విక్రమ్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ మేడిశెట్టి శ్రీధర్, గిరియాదవ్, వెంకటేశ్, నందు, శ్రీను, అశోక్, పెద్దయ్య, పర్వతాలు, నర్సింహ్మా, భరత్, కిరణ్ ఉన్నారు.

## తహసీల్దార్‌గా గిరిజ బాధ్యతల స్వీకరణ

**ఆమనగల్లు, ఆగస్టు7, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల తహశీల్దార్‌గా గిరిజ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. 9నెలల కాలంగా ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ జ్యోతి వేరే ప్రాంతానికి బదిలి అయింది. ఆమె స్థానంలో గిరిజ ఆమనగలు మండల తహశీల్దార్‌గా బదిలీపై ఇక్కడికి వచ్చింది. నూతన తహశీల్దార్ గిరిజకు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. డి.టి. నారాయణరెడ్డితో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.

## మన్నెగూడకు తరలిన చేనేత కార్మికులు



ఆమనగల్లు నుండి సభకు తరలివెళ్తున్న చేనేత కార్మికులు

**ఆమనగల్లు, ఆగస్టు7, ప్రభాతవార్త:** జాతీయ చేనేత దినోత్సవం సంధర్బంగా హైదరాబాద్ నగర శివారులోని మన్నెగూడలో నిర్వహిస్తున్న చేనేత కార్మికుల సభకు ఆమనగల్లు పట్టణం నుండి పెద్దఎత్తున చేనేత కార్మికులు తరలివెళ్ళారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న కొండా బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం ర్యాలీగా రాజీవ్ చౌరస్తా వద్దకు చేరుకుని అక్కడి నుండి వారు ఏర్పాటు చేసుకున్న వాహనంలో మన్నెగూడకు తరలివెళ్ళారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కమిటీ అధ్యక్షుడు గాజుల శ్రీను, ఎంగలి బాలకృష్ణ, అవ్వారి శివలింగం, భీమనపల్లి దుర్గయ్య, అప్పం శ్రీను, మస్న సత్యనారాయణ, పాలాది పురుషోత్తం, మామిడిశెట్టి గోపాల్, ఎంగలి రామయ్య, భీమనపల్లి సత్తయ్య తదితరులు ఉన్నారు.

## గోవులను రక్షించాల్సిన బాధ్యత అందరిది

-బాలకృష్ణ గురు స్వామి



**శంషాబాద్ ఆగస్టు7, ప్రభాతవార్త :** గోవులను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ప్రముఖ ఆధ్యాత్మిక గురువు బాలకృష్ణ గురుస్వామి సూచించారు. హైదరాబాద్ నుండి తిరుపతి మీదుగా అరుణాచలం వరకు చేపట్టిన గో మహా పాదయాత్ర ఆదివారం సాయంత్రం శంషాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయానికి చేరుకున్నది రాత్రి అక్కడ బస చేసిన అనంతరం బాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో యాత్ర సోమవారం ఉదయం తిరిగి ప్రారంభించారు. శ్రీ రేణుక తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ గుగ్గిళ్ల రామనాథ ముదిరాజ్ యాత్రికులకు భోజన వసతి ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం యాత్ర ప్రారంభం సందర్భంగా బాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ....దేశంలో గోసంపద రోజురోజుకు అంతరించిపోతున్నదని గోవులను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉన్నదని తెలిపారు. గోవులు ఉంటేనే సమాజానికి మేలు జరుగుతుందని ఆయన సూచించారు. గుగ్గిళ్ల రామనాథ్ ముదిరాజ్ మాట్లాడుతూ...శంషాబాద్ మండలంలో గో ప్రేమికులు పలు చోట్ల గోశాల ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో సైతం చిన్నపాటి గోశాలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన వివరించారు. అనంతరం బాలకృష్ణ గురుస్వామితో పాటు పాదయాత్ర చేస్తున్న వారిని రామనాథ్ ముదిరాజ్ శాలువాతో సన్మానించారు.

## చకచక సాగుతున్న సిమెంట్ రోడ్డు పనులు

**నందిగామ ఆగస్టు7, ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలోని 7వ.వార్డులో సోమవారం సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి ప్రారంభించారు. తమ వార్డులో సిమెంట్ రోడ్డు నిర్మాణం జరగడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ చించెటి కృష్ణా గౌడ్, వార్డుమెంబర్ , ఈశ్వర్ యాదవ్, మాజీ వార్డు సభ్యుడు శివ్వగల్ల సతీష్, ఎర్రగారి రమేష్, శివ్వగల్ల రమేష్, కాంట్రాక్టర్ భిక్షపతి, ఎర్రగారి కృష్ణ, బొమ్మగల్ల నర్సింహ్మా, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.



నందిగామలో ఏడవ వార్డులో సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి

# ప్రజా యుద్ధనౌక గద్దర్‌కు ఘన నివాళులు



గద్దర్‌కు నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు



గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



గద్దర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సిఐటియు నాయకులు

### కడ్తాల్ మండలంలో

**కడ్తాల్, ఆగస్టు 07 ప్రభాతవార్త :** కడ్తాల్ మండల కేంద్రంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బహుజన ముద్దుబిడ్డ తెలంగాణ తొలిదశ మలిదశ ఉద్యమ జ్వాల ప్రజాయుద్ధనౌక ప్రజల మనిషి గద్దర్ అన్నకు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కడ్తాల్ మండల ఎంపిపి కమ్లిమోత్యనాయక్ తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, కడ్తాల్ మండల కో ఆప్షన్ సభ్యులు జాంగీర్‌బాబా, సామాజికవేత్త కె. చందోజీ, కడ్తాల్ మండల టిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు కాటోజు వాణిశ్రీ, కడ్తాల్ మండల బిసి సంఘం అధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేష్, కడ్తాల్ కురుమ యువ చైతన్య సంఘం అధ్యక్షుడు నార్లకంటి లక్ష్మినారాయణ, మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి చిన్నమొని కృష్ణ, సభ్యులు మూడ యాదగిరి, బిజెవైఎం నాయకుడు భగీరథ, వార్డు సభ్యులు పెరుమాళ్ల మల్లయ్య, గడ్డమీద తాండా ఉపసర్పంచ్ చినావత్ రమణ నాయక్, ఉద్యమ నాయకులు పత్రికా మిత్రులు కందికంటి మల్లేష్‌గౌడ్, రావిచెడ్ రజాక్‌బాయ్, యువజన సంఘం సభ్యులు, యువకులు షరీఫ్, క్యామ మహేష్, రమేష్, కో ఆప్షన్ సభ్యులు లాయక్ అలీ, కాంగ్రెస్ నాయకులు కంబాల మల్లయ్య, గ్రామ పంచాయతీ కార్మికులు చెన్నయ్య, భవానికుమార్, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### కొత్తూర్ మండలంలో

**కొత్తూర్, ఆగస్టు 7. ప్రభాతవార్త :** కొత్తూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో సోమవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మెండె కృష్ణయాదవ్ ఆధ్వర్యంలో ప్రజాగాయకుడు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమంలో తన పాటల ద్వారా ఉద్యమానికి ఊపిరి పోసిన గొప్ప గాయకుడు గద్దర్ అని కొనియాడారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణ, దేశాల జైపాల్, నర్సింహ్మారెడ్డి, రవీందర్‌రెడ్డి, జంగయ్య, దేశాల బీమయ్య, రాజు, రవినాయక్, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

### షాబాద్ మండలంలో..

**షాబాద్, ఆగస్టు 7, ప్రభాతవార్త :** ప్రజల ఆకలిని అక్షరాలుగా మలిచి సమ సమాజ స్థాపన కోసం పాటను తూటా కన్నా శక్తివంతంగా మార్చి తన పాటను ప్రపంచానికే పరిచయం చేసిన ప్రముఖ విప్లవ కవి, ప్రజాగాయకుడు గద్దర్ మరణం తీరని లోటని అఖిలపక్షం నాయకులు తెలి పారు. సోమవారం షాబాద్ అంబద్కేర్ చౌరస్తా వద్ద ప్రజా నౌక గద్దర్‌కు ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, నాయకులు వెంకట్‌యాదవ్, రవీందర్, అస్మత్, రాము, సత్యనారాయణ, రవీందర్, శ్రీనివాస్, గౌరీ, సాజిద్, ప్రభాకర్, సత్తయ్య, జంగయ్య తదితరులు ఉన్నారు.

### కందుకూరు మండలంలో..

**కందుకూరు, ఆగస్టు 7, ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు యుద్దనౌక గద్దర్ అకాల మరణం తీర్చలేదని దని అయన అశయాల సాదనకై ప్రతి ఒక్కరు పనిచేయాలని సిఐటియు మండల కన్వీనర్ బుట్టి బాలరాజ్ పేర్కొన్నారు. గద్దర్‌మృతి పట్ల సోమవారం మండల పరిషత్ కార్యాలయం అవరణలో సిఐటియు అద్వర్యంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులు అర్పించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంతోనే గ్రామాల అభివృద్ధి : వీర్లపల్లి శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 7, (ప్రభాతవార్త):** ఇందిరమ్మ రాజ్యంతోనే గ్రామాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రానగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు లాల్‌పహాడ్ చౌరస్తా నుంచి ఇంద్రానగర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వీర్లపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని అన్నారు. గతంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ, ఫించన్లు, కొత్త రేషన్ కార్డులు అందించినట్లు ఆయన పెర్కోన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఒక్క రేషన్ కార్డు కూడ ఇవ్వలేదని హెద్దెవ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజలు విసుగుచెందిపోయారని అన్నారు. ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన నాయకులు ప్రజా సమస్యలను గాలికోదిలేశారని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రాతిపదికన యాదవులకు సీట్లు కేటాయించాలి

- అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షులు రమేష్ యాదవ్

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త:** జనాభా ప్రాతిపదికన అన్ని రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, కార్పొరేషన్ చైర్మెన్లు, పంచాయితీ ఎన్నికలతో సహా అన్ని ఎన్నికల్లో యాదవులకు సీట్లు కేటాయించాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రమేష్ యాదవ్ డిమాండ్ చేశారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశాన్ని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బర్ల జగదీశ్వర్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రమేష్ యాదవ్ హాజరై మాట్లాడారు..యాదవులు అన్ని రాజకీయ పార్టీల్లో క్రియాశీలకపాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. యాదవులందరు ఐక్యతగా ఉండి అన్ని రాజకీయ పార్టీల్లో జనాభా ప్రాతిపదికన సీట్లు సాధించి గెలవాలని అన్నారు. యాదవులకు సామాజికంగా, రాజకీయంగా రావలసిన వాటా ప్రకారం 22 ఎమ్మెల్యే సిట్లు, 7ఎమ్మెల్సీ సీట్లు, 5 ఎంపి సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా గాన కోకిల బెల్లి లలిత వర్ధంతిని అధికారింకంగా నిర్వహించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి మండల కేంద్రంలో బెల్లి లలిత విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని యాదవులకు సూచించారు. కార్యక్రమంలో యాదవ సంఘం రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్, యర్రిపల్లి అంజయ్య యాదవ్, ఎలిగపల్లి నారాయణ యాదవ్, చింతల బాలరాజు యాదవ్, కసరమోని మల్లేష్ యాదవ్, దండె శ్రీశైలం యాదవ్, ముచ్చర్ల వెంకటేష్ యాదవ్, నడికుడి రఘునాథ్ యాదవ్, కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.



అఖిల భారత యాదవ మహాసభ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతున్న యువజన విభాగం అధ్యక్షులు రమేష్ యాదవ్ చిత్రంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బర్ల జగదీశ్వర్ యాదవ్ తదితరులు

## సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలి



శంకర్‌పల్లిలో టియుటిఎఫ్ జెండాను ఆవిష్కరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఘునందన్‌రెడ్డి

**శంకర్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:** ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన, లోప భూయిష్టమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సిపిఎస్)ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రఘునందన్‌రెడ్డి అన్నారు. బదిలీలు, పదోన్నతులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. టియుటిఎఫ్ ఆవిర్భవించి 12 సంవత్సరాలు పూర్తయి 13వ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా శంకర్‌పల్లిలో టియుటిఎఫ్ జెండాను రఘునందన్‌రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా పదోన్నతులు, నాలుగు ఏండ్లగా బదిలీలు లేక అదే క్యాడర్‌లో రిటైర్ అయ్యే పరిస్థితిలో ఉపాధ్యాయులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని, సర్వీస్ రూల్స్ వివాదంతో పదోన్నతులు లేక నిలిచిపోయిన మండల విద్యాధికారి, జిల్లా ఉప విద్యాధికారి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

## 10న కలెక్టరేట్ వద్ద ఉపాధ్యాయుల ధర్నా




శంకర్‌పల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు

**శంకర్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ఈ నెల 10న ఉపాధ్యాయులంతా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ ధర్నాలో ఉపాధ్యాయులు అందరు పాల్గొనాలని తపస్ జిల్లా అధ్యక్షుడు కాశిరావు పిలుపునిచ్చారు. శంకర్‌పల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పిఆర్‌సి వేసి మధ్యంతర భృతి ఇవ్వాలని, సిపిఎస్ విధానం రద్దు చేసి పాత విధానాన్ని అమలు చేయాలని, 317 జివో ద్వారా స్థానికత కోల్పోయిన వారికి సొంత జిల్లాలకు వెళ్లేందుకు అవకాశం కల్పించి సూపర్ న్యూమరికల్ పోస్టులు మంజూరు చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఇంకా ఇతర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మయ్య, శంకర్‌పల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జంగయ్య, శీను, ఉపాధ్యాయులు సుగుణ, నవనీత, కృష్ణయ్య, ఉమామహేశ్వరరావు, మల్లేశం, సంధ్య, మల్లికార్జున, ఆనందం, సుజంద్రకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసిన వైద్యాధికారులు

**కొత్తూర్, ఆగస్టు 7. ప్రభాతవార్త :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి హరికిషన్ అన్నారు. సీజనల్ వ్యాధులు కండ్లకలక ప్రబలుతున్న నేపథ్యంలో కొత్తూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం అవగాహన సదస్సులు, హెల్త్ క్యాంపులు నిర్వహించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఈ నేపథ్యంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ హరికిషన్ తెలిపారు. అలాగే కంటి కలక కూడా ఎక్కువగా వస్తుందని దానిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. ఇది సాధారణ కంటి జబ్బు అని అంతగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. తరచుగా కళ్లను శుభ్రపరిస్తే కంటి కలకను అరికట్టవచ్చని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 7, ప్రభాతవార్త:** మంచాల మండలం బండలేమూర్ గ్రామానికి చెందిన గడ్డం యాదయ్య అనే వ్యక్తి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రచార కమిటీ కార్యదర్శి దండెం రాంరెడ్డి మృతుని కుటుంబానికి ప్రగాడ సానుభూతి ప్రకటించి పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుబానికి రూ.10వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ మంగశ్రీనివాస్, ఉప సర్పంచ్ సత్యం, వార్డు సభ్యులు జోగు రాజు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దేవసోత్ హతిరాం, నాయకులు రాములు, రాఘవ కురుమ తదితరులున్నారు.

## పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు వేయించాలి



పశువులకు గాలికుంటూ టీకాలు వేస్తున్న వైద్యులు

**కొత్తూర్, ఆగస్టు 7. ప్రభాతవార్త :** పశువులకు తప్పకుండా గాలికుంటూ నివారణ టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డా.స్ఫూర్తి అన్నారు. కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని కుమ్మరిగూడలో సోమవారం 100పశువులకు గాలికుంటూ నివారణ టీకాలు వేశామని డాక్టర్ స్ఫూర్తి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం టీకాను ఉచితంగా వేస్తుందని, పశువులు ఉన్న రైతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. వర్షాకాలంలో ఇలాంటి వ్యాధులు రావడం సహజమని తెలిపారు. పశువుల పట్ల రైతులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ మాధవి, పశువైద్య సిబ్బంది శ్రీలత, మల్లయ్య, కృష్ణ, రవి, రాజు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి



**తలకొండపల్లి ఆగస్టు7, ప్రభాతవార్త :** ఎస్సీ కాలనీ సమస్యలపైన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పట్టించుకోవడం లేదని ఎమ్మార్పిఎస్ నాయకులు దుయ్యబట్టారు. సోమవారం తలకొండపల్లి నరగామంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో మాదిక కాలనీ సమస్యలపైన నిరసన చేశారు. ఈ సందర్భంగా కిరణ పూలె మాదిగ మాట్లాడుతూ....తలకొండపల్లి గ్రామంలో ఉన్న ఎస్సీ కాలనీ సమస్యలపైన మూడు నెలల క్రితం వినతి పత్రం అందించడం జరిగింది అయిన దానిపైన ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకుండా ప్రభుత్వం వ్యవహరిసూనత చోద్యం చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం వస్తే రోడ్డులు చెరువును తలపిస్తుందని పేర్కొనారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పూర్తి చేయాలని ఎమ్మార్పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జిల్లా కో ఇంచార్జీ శ్రీకాంత్, గ్రామ అధ్యక్షుడు మీసాల శ్రీను, మహేష్, శివరాజ్, సురేష్, కుమార్, కృష్ణ, రమేష్, మహేష్, యాదయ్య, శ్రీశైలం, సురేష్, ఎంఎస్ఎఫ్ గ్రామ అధ్యక్షుడు భాస్కర్, ఉదయ్ కిరణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యల సాధనకు కృషి చేస్తాం



సభ్యత్వ నమోదు చేస్తున్న జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 7, (ప్రభాతవార్త):** ఉపాధ్యాయులు ఎదుర్కోంటున్న సమస్యల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని పీఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగాలి గోవర్ధన్‌యాదవ్ అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రానగర్, చౌదరిగూడ, ఎదిర, పెద్ద ఎల్కిచర్ల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 2023సంవత్సర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌యాదవ్ మాట్లాడుతూ పీఆర్‌టియుటీఎస్ ఆద్వర్యంలో ఇప్పటి వరకు అనేక సమస్యలను సాధించినట్లు ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఉపాధ్యాయులకు ఎలాంటి సమస్యలు ఉన్న తమ యునియన్ ద్వార సరిష్కారిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టియుటీఎస్ మండల అధ్యక్షుడు నర్సింహులు, శ్రీనివాస్, జగన్, వెంకట్‌రావు, కృష్ణారెడ్డి, శంకర్, బాలీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐగా ఎన్నికైన రాహుల్

**జిల్లెడు చౌదరిగూడ, ఆగస్టు 07, (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గాలిగూడ గ్రామానికి చెందిన బోయపల్లి రాహుల్ ఎస్ఐగా ఎన్నికైయాడు. గ్రామానికి చెందిన బోయపల్లి బాబు చంద్రమ్మలకు రాహుల్, శ్రీను ఇద్దరు కుమారులు వీరిద్దరు ప్రస్తుతం ఎస్‌జిటి ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన ఎస్ఐ పరీక్షలకు ఇద్దరు హాజరు కాగ ప్రస్తుతం రాహుల్ ఉత్తీర్ణులైనట్లు తెలిసింది. దీంతో తల్లిదండ్రులతో పాటు గ్రామస్తులు రాహుల్‌ను అభినందించారు. పేద కుటుంబబానికి చెందిన రాహుల్ ఎస్ఐగా ఎన్నిక కావడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## టీకాలు వేసేందుకు ప్రత్యేక డ్రైవ్

**మొయినాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్త:** మిషన్ ఇంద్రధనుస్సులో భాగంగా టీకాలు తీసుకోవడంలో విఫలమైన పసిపిల్లల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బివిరావు తెలిపారు. చేవెళ్ల డివిజన్‌లోని మొయినాబాద్ ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద మంగళారం సబ్ సెంటర్‌లో సోమవారం ఏడుగురికి వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పసిపిల్లలు ఎవరైనా టీకాలు వేయించుకోలేకపోతే వారి కోసం ఆగస్టు 7 నుంచి 12 వరకు, సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు, అలాగే అక్టోబర్ 9 నుంచి 14 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రోజుల్లో ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండి టీకాలు వేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీకా అధికారిణి డా.స్వర్ణకుమారి, చేవెళ్ల డివిజన్ ఉప జిల్లా ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ దామోదర్, మొయినాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వాణి, స్థానిక సూపర్‌వైజర్ సునీత, ఆశలు పాల్గొన్నారు. కాగా లాగున చందనవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రుద్రారం గ్రామంలో ఇద్దరికి, హైదరాబాద్ గ్రామంలో 14 మందికి, దోసవార్డులో 12 మందికి, తాళ్లపల్లిలో 11 మందికి, శంకర్‌పల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలో శంకర్‌పల్లిలో ఒకరికి, రావులపల్లిలో ఇద్దరికి, బుల్కాపూర్‌లో ఒక్కరికి టీకాలు వేశారు.



ప్రత్యేక డ్రైవ్‌లో టీకాలు వేస్తున్న రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బివిరావు

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్



మద్గుల్‌తాండలో గ్రామ కమిటీ ఎన్నికల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్

**కోట్‌పల్లి, ఆగస్టు 7,ప్రభాతవార్త;**
వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కోట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల మండల పరిధిలోని మద్గుల్‌తాండలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయితే మన తెలంగాణ అభివృద్ధి చెందుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసింది ఏమి చేయలేదన్నారు. ప్రతి పల్లెలో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో చేసిన అభివృద్ధి పనులే తప్ప ఏమి లేదన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా రాజునాయక్ ఉపాధ్యక్షులుగా నేరునాయక్,ఎన్నుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంరెడ్డి, రాజిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అనంత్ రాములు గౌడ్, మధుసుధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాంరెడ్డి, ఖాజాపాష, తది తరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై స్రవంతికి సన్మానం



నూతన ఎస్సై స్రవంతిని అభినందించి శాలువతో సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్,

**కోట్‌పల్లి, ఆగస్టు 7,ప్రభాతవార్త;**
నూతనంగా వికారాబాద్ మహిళ పోలీస్ స్టేషన్ నుంచి కోట్‌పల్లి పోలీస్ స్టేషన్ బదిలీపై వచ్చిన ఎస్సై స్రవంతిని సోమవారం నాడు పోలీస్‌స్టేషన్‌లో మార్యద పూర్వకంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ కలిసి అమెను శాలువతో సన్మానించారు.అయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, రాజిరెడ్డి, బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి, దుర్గంచెర్వు పాండు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు,

## నూతన తహసీల్దార్ ఆశాజ్యోతికి సన్మానం

**కోట్‌పల్లి, ఆగస్టు 7,ప్రభాతవార్త :** నూతనంగా బదిలీపై కోట్‌పల్లి మండల కేంద్రనికి వచ్చిన తహశీల్దార్ అశాజ్యోతిని సోమవారం నాడు కోట్‌పల్లి తహశీల్దార్ కార్యాలయంలో అమెకు శాలువతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ పార్టీ కార్యకర్తలు కలిసి అమెను సన్మానించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.ధరణిలో ఉన్న రెవెన్యూ సమస్యలు ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే దిశగా చూడాలని అయన పేర్కొన్నారు ఈకార్యక్రమంలో బార్వాద్ ఎంపీటీసీ నర్సింహారెడ్డి మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, రాజిరెడ్డి, రాంరెడ్డి, దుర్గంచెర్వు పాండు, తదితరులు ఉన్నారు,

## కథ చెబుతారా ఊ కొడతాం పోటీలు



**తాండూరు టౌన్ ఆగస్టు7,ప్రభాతవార్త :**
తిరుమల తిరుపతి దేవాస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని శ్రీ నేతాజీ గురుకుల్ హై స్కూల్‌లో కథ చెబుతారా ఊ కోడతాం పోటీలు నిర్వహించారు.ఈ పోటీలో పది సంవత్సరాల నుండి 15 సంవత్సరాల గ్రూపులో 33 మంది విద్యార్థులు,ఐదు సంవత్సరాల నుండి పది సంవత్సరాలలోపు జూనియర్స్ విభాగంలో 38 మంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా విభాగం ఏలో పదవ తరగతి విద్యార్థి వైష్ణవికి మొదటి బహుమతి,(శ్రీ నేతాజీ స్కూల్ ), 9వ తరగతి విద్యార్థి శ్రీనిధికి ద్వితియ బహుమతి (శివం గ్రామర్ స్కూల్ ) తృతియ బహుమతి విశ్వ వేద స్కూల్‌కు లభించింది. జూనియర్స్ విభాగంలో ప్రహర్షకి మొదటి బహుమతి (శ్రీ నేతాజీ స్కూల్) మోక్ష,ఆరాధ్యలకు తృతియ బహుమతితో విజేతలుగా నిలించారు.ఈ కార్యక్రమంలో నేతాజీ గురుకుల్ హైస్కూల్ డైరెక్టర్ మణిమాల,ప్రిన్సిపల్ శివలీల,ఫ్రంట్ లైన్ రవీంద్ర రెడ్డి,కవిత,శేశిందర్ రెడ్డి,తిరుమల తిరుపతి దేవాస్థానం హింధూ ధర్మ ప్రచార పరిషత్ ప్రోగ్రా అసిస్టెంట్ గూడూరు హరినాథ్,టిటిడి ధార్మిక మండల సభ్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**తాండూరు టౌన్ ఆగస్టు7,ప్రభాతవార్త :**
గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటీయు నాయకులు డిమాండ్ చేశారు.సోమవారం తాండూరు మండల కార్యాలయం నుండి గ్రామపంచాయతీ కార్మికులు అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు.అనంతరం గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించి వారి సేవాలను గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పంచాయతీ కార్మికుల నిరసనకు మద్దతు తెలిపి వారి సమస్యలనే వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేనిచో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాండూరు సీనియర్ నాయకులు భీమయ్య,మండల అధ్యక్షుడు శాంతమ్మ,వెంకటమ్మ,జిలాని భీమయ్య,రవి,నరసింహులు,కిరణ్ కిష్టప్ప,మండల అధ్యక్షుడు శ్యామప్ప,నరేష్,లక్ష్మీ చందు,పెద్దెముల్ మండల శ్రీనివాస్ బాలమణీ,తదితరులు పాల్గొన్నారు.



# కడ్తాల్ మండలం అభివృద్ధిలో దూసుకుపోతుంది

-కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్



పోలీస్‌స్టేషన్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**కడ్తాల్,ఆగస్టు 7 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండలం అభివృద్ధిలో దూసుకుపోతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మండల కేంద్రంలో బట్టర్ ఫ్లై సంస్థ ఆధ్వర్యంలో సిపిఆర్ నిధులు రూ. 1.50 కోట్లతో నిర్మిస్తున్న పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాన్ని సోమవారం జడ్పీటిసి దశరథ్‌నాయక్, బట్టర్ ఫ్లై సిటి ఈడి రమేష్‌బాబు, సిఐ వెంకటేశ్వర్లు, సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంషాబాద్ నుండి తుక్కుగూడ మంజూరైందని, కల్వకుర్తి అభివృద్ధికి సీఎం కెసిఆర్ అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. కడ్తాల మండంలో గ్రంథాలయ భవన నిర్మాణానికి రూ. కోటి, ఎంపిడిఓ కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరయ్యాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మెట్రో రైలును ఆమనగల్లు వరకు పొడిగించాలని సీఎం దృష్టికి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తీసుకుపోగా స్పందించిన సీఎం కెసిఆర్ ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావులను ఆదేశించగా ఆయన వెంట మెట్రో ఎండి ఏవిఎస్ రెడ్డికి ప్రతిపాదనలు పంపారని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ తెలిపారు. నూతనంగా నిర్మించే పోలీస్ స్టేషన్‌ను త్వరలో ప్రారంభించే కార్యక్రమానికి మంత్రి కెటిఆర్, హోంమంత్రి మహమూద్ అలీలు ముఖ్య అతిథులుగా వస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, ఎస్సైలు హరిశంకర్‌గౌడ్, వెంకటేష్, ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, వినోద్, ఎంపిటిసి గోపాల్, ఉపసర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ కమిటి డైరెక్టర్ లాయక్ అలీ, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మోకిలను మున్సిపాలిటీగా చేయడం తగదు

-చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం



శంకర్‌పల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం

**శంకర్‌పల్లి, ఆగస్టు 7 ప్రభాతవార్త:**
మోకిలను చుట్టుపక్కల గ్రామాలతో కలిపి మున్సిపాలిటీగా చేయడం తగదని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం అన్నారు. శంకర్‌పల్లిలో సోమవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. మోకిలను కేంద్రంగా చేసుకుని కొండకల్, శేరిగూడ, దొంతన్‌పల్లి, గోపులారం, ఇరుకుంట తండా, కాకర్ల గుట్ట తండా, పొన్నగుట్ట తండా, మహరాజ్‌పేట్, జన్వాడ, మీర్జాగూడ, మియాఖాన్ గడ్డ, ఇంద్రారెడ్డినగర్ తదితర గ్రామాలను కలుపుతూ మున్సిపాలిటీగా చేయాలన్న ప్రతిపాదన వల్ల పేదలపై ఆర్థిక భారం పడుతుందని అన్నారు. పేదలు ఉపాధి కోల్పోయే అవకాశం ఉంటుందని అన్నారు. మోకిలలో కలుపుతామన్న అన్ని గ్రామాలు దూరంగా ఉన్నందున వాటిని గ్రామాలుగానే పరిగణించాలని కోరారు. గ్రామానికి గ్రామానికి మధ్య దూరం కూడా సుదూరంగా ఉందని అన్నారు. మున్సిపాలిటీ అయితే ఇంటి పన్నులు పెరుగుతాయని, ఇంటి నిర్మాణ ఖర్చులు పెరుగుతాయని అన్నారు. ప్రజల తరఫున అవసరమైతే మంత్రి కెటిఆర్‌ను కలుస్తామని, సమస్యను వివరిస్తామని అన్నారు. ప్రభుత్వం కూడా ప్రజల ఆమోదం మేరకు నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఎవరు గాలి వార్తలను నమ్మవద్దని, గ్రామ పంచాయతీ పాలకవర్గాల తీర్మానం మేరకే నిర్ణయం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండకల్ ఎంపిటిసి బద్దం సురేందర్‌రెడ్డి, మోకిల మాజీ ఎంపిటిసి యాదయ్య, నాయకులు బయన్న, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

-జడ్పీచైర్‌పర్సన్ అనితాహరినాథ్ రెడ్డి

**కందుకూరు, అగస్టు 7, ప్రభాతవార్త:**
గ్లోబల్ వార్మింగ్‌ను కాపాడుకోవడం ద్వారానే ప్రాణికోటి మనుగడ సాఫీగా సాగుతుందని దానికోసం ప్రభుత్వా లు చేపడుతున్న క్యాక్రమాలలో ప్రజలు భాగస్వాములు కావాలని జెడ్పి చేర్పర్సన్ డా తీగల అనితాహరినాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సాదించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ అధినేత రాష్ట్ర ముఖ్య మంత్రి కేసిఆర్ అధికారం చేపట్టిన నాటినుండి దీర్గకాలిక ప్రయోజనా లను దృష్టిలో పెట్టుకుని కార్యాచరన రూపొందించుకుని పనిచేయడం జరుగుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకై తొలుత మిషన్ కాకతీయ ద్వారా భూగర్భజలాల అభికి చెర్వులను కుంటలను పురబివృద్ధి చేయడం వర్షం నీటిని అదిమిపట్టుకొవడం జరిగిందన్నారు. హరితహారం కార్యక్రమం ద్వారా అంతరిస్తున్న వృక్ష సంపదను పెంపొందించడం జరుగుతుందన్నారు. ప్రాణికోటి మనుగడలో గాలిచ నీరు ప్రధానమైనవని పంచభూతాలలో ఈ రెండు ప్రత్యేక మైనవన్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలో ప్రజలు బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే అదర్శంగా నిలుస్తుందన్నారు. జిల్లా లో జెడ్పి నిదులు రూ 100 కోట్ల రూపాలయతో గ్రామీణాభివృద్ధికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. గ్రామాలు అభివృద్ధి సాదిస్తేనే రాష్ట్రం దేశం అభివృద్ధి చేందుతుందని ప్రధానంగా పారిశుద్యం, తాగునీరు, వంటి కార్యక్రమాలను ప్రాదాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో మరిన్ని కార్యక్రమాలను చేపట్టి జిల్లాను అధర్శంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళలాగా తీసుకుని ముందుకు సాగుంతుందన్నారు. పరిశ్రమల ఏర్పాటు ద్వారా యువతకు ఉపా ది అవకాశాలు పెరుగుతాయని ప్రపంచ స్థాయి పరిశ్రమలు ఈ ప్రాంతానికి వస్తున్నాయని రాబోయే రోజులలో ఈ ప్రాంతానికి మంచి భశిష్యత్తు ఉంటుందని ఈ ప్రాంతంలో త్వరలో మెడికల్‌కాలేజీ వంద పడకల అసుపత్రి ఏర్పాటు కానుందని అదేవిదంగా మెట్రోరైలు కూత పెట్టనుంది పేర్కొన్నారు. పరిశ్రమల ఏర్పాటు, మెడకల్ కాలేజి అసుపత్రి, మెట్రో కూత వలన ఎటు యాబై నుండి వంద కిలోమీటర్ల దూరం ప్రగతి జరుగుతుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర అభవృద్దికోసం పనిచేస్తున్న కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉన్నారని దానిద్వారానే ఇదిసాద్యమైందని పేర్కొన్నారు. తెలంగాణలో మల్లి కేసిఆర్ నాయకత్వం లోని ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## స్వచ్ఛంద సేవలో మందిపల్ యువకులు



**చౌడపూర్ ఆగస్టు7,ప్రభాతవార్త :**
స్వచ్ఛంద సేవలో ముందుకు సాగుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న మందిపాల్ విఫర్ యూ యూత్ సభ్యులు సంతి అజయ్,సింగరమోని శ్రీకాంత్,ప్రేమ్ కుమార్ గౌడ్, కల్లేతి మదన్ కుమార్,ములుగు జిల్లాలో నిత్యావసర సరుకుల పంపిణీలో పాల్గొన్నారు.భారీ వర్షాలకు నష్టపోయిన పస్ర,మేడారం,నార్లపూర్,గ్రామాలలో హెచ్ఎం టీవి మరియు ప్యూర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు,దుస్తులు పంపిణీ చేసి ఆదర్శంగా నిలించారు. అంతకు ముందు కూడా మండల పరిధిలోని మందిపాల్ గ్రామానికి చెందిన యువకులు కరోనా సమయంలోనూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల నుంచి మెప్పును పొందారు.

## ప్రజా గళం గద్దర్‌కు ఘన నివాళులు



**చౌడాపూర్ ఆగస్టు7,ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో ప్రజాయుద్ధ నౌక,విప్లవ గొంతుక గద్దర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.ఉద్యమ గొంతై తన పాటలతో విప్లవాత్మక మార్పులు తెచ్చి,తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన గద్దర్ జీవిత చరిత్ర అందరికి ఆదర్శమని పలువురు మాట్లాడారు..ఈ కార్యక్రమంలో వివిధ యువజన సంఘాలు,పలు పార్టీల నాయకులు అశోక్ కుమార్,వెంకటేష్,శంకర్,శ్రీనివాస్,కిషన్ నాయక్,సుందర్ రాజు, రాము,గౌరీశంకర్,గని,గోపాల్,ఆటో యూనియన్ సభ్యులు,యువకులు పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లో బోనాల జాతర ముగింపు



బోడుప్పల్‌లో జరిగిన రంగం కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ బుచ్చిరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు

**బోడుప్పల్, ఆగస్టు 7 ప్రభాతవార్త :**
బోడుప్పల్‌లో బోనాల జాతర సందర్భంగా రంగం కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. రంగం కార్యక్రమంలో భవిష్యవాణి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ సామల బుచ్చిరెడ్డి, మంద సంజీవరెడ్డి, తోటకూరి జంగయ్యయాదవ్‌లతో పాటు పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. రంగం సందర్భంగా వేలాది మంది భక్తులు బంగారు మైసమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. సోమవారం సాయంత్రం నుండి రాత్రి వరకు అమ్మవారి ఫలహార బండ్ల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు.

## నాయకుడి అంత్యకియల్లో పాడమోసిన కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



కాంగ్రెస్ నాయకుడి అంత్యక్రియల్లో పాడెమోసిన తిరుపతిరెడ్డి

**కొడంగల్,అగస్టు 7ప్రభాతవార్త**
కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు రుద్రారం చెన్నారెడ్డి మృతిపట్ల టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సోదరుడు,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి సంతాపం తెలిపారు.సోమవారం కొడంగల్ మండలంలోని రుద్రారంలో జరిగిన చెన్నారెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్న ఆయన పాడెమోసారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఇదిలావుండగా చెన్నెరెడ్డి మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి,ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిలు వేర్వేరుగా రుద్రారంకు చెరుకొని పార్దివ దేహానికి నివాళులర్పించి సంతాపం తెలిపారు.వారి కుటుంబ సభ్యులను ఓదారుస్తు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే పీసీసీ సభ్యులు ఎండీ.యుసుఫ్,మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, కొడంగల్ నయ్యూలు సంతాపం తెలిపారు.గతకొంత కాలంగా అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చెన్నారెడ్డి ఆదివారం తెల్లవారుజామున మృతిచెందగా సోమవారం ఆయన స్వగ్రామం రుద్రారంలో అంత్యక్రియలు నిర్వహించారు.

### ఎస్సై ఉద్యోగానికి ఎంపికైన బాలంపేట వాసి

**దౌల్తాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్తః**
ఎస్సై పరీక్షా ఫలితాల్లో దౌల్తాబాద్ మండలం బాలంపేట గ్రామానికి చెందిన ఈడిగి వెంకటయ్యగౌడ్, మంగమ్మ దంపతుల కుమార్తె శ్వేత ఉత్తీర్ణత సాధించి ఎస్సై ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఆమె ఎంపిక పట్ల తల్లి దండ్రులు, గ్రామస్థులు, తోటి స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

### నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**దౌల్తాబాద్, ఆగస్టు 7 ప్రభాతవార్తః**
మండల పరిధిలోని దేశాయిపల్లి గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ కోట్ల మహిపాల్, వైస్ ఎంపీపీ మైపాల్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. రూ. 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను చేపట్టినట్లు వారు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు వారు సూచించారు.

### తహసీల్దార్‌ను సన్మానించిన ఎంపిపి కొప్పు సుకన్య భాష

**యాచారం, ఆగస్టు 7 ప్రభాతవార్త :** యాచారం మండల నూతన తహసీల్దార్‌గా భాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌రెడ్డిని సోమవారం ఎంపిపి కొప్పు సుకన్యభాష, వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో రైతుల రెవిన్యూ సమస్యల పరిష్కారానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయలక్ష్మి, తాటిపర్తి సర్పంచ్ దూస రమేష్, నాయకులు నారిమల్ల రమేష్, చంటి తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న ఎంపిపి కొప్పు సుకన్యభాష, వైస్ ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి

## ఆపదలో ఆదుకునేదే సిఎం రిలీఫ్ ఫండ్



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ ఆగస్టు7,ప్రభాతవార్త :**
ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ఎంతో ఉపయోగపడుతుందని శంషాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ చెన్నం అశోక్ పేర్కొన్నారు.చిన్న గొల్లపల్లి వార్డులో అనారోగ్యంతో భాదపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందిన వారికి మంజూరైన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెన్నం అశోక్ సూచించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక చొరవతో సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా అనేకమందికి మేలు చేకూరుతున్నదని అన్నారు.చిన్న గొల్లపల్లికి చెందిన దీపికకు మూడు లక్షల రూపాయలు,ఇందిరాకు 24వేల రూపాయల చెక్కులను అందజేశారు.సామాన్య ప్రజలు సైతం కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకునే పరిస్థితి కల్పించిన ముఖ్యమంత్రి ఎంతో అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలోఎంపిపి జయమ్మ శ్రీనివాస్,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడిగంటి చంద్రారెడ్డి,చిన్న గోల్కొండ సింగిల్ విండో చైర్మన్ దవణాకర్ గౌడ్,హామీదుల్లా నగర్ సర్పంచ్ వి.సతీష్ యాదవ్,కాచారం సర్పంచ్ రామ్ గోపాల్,శంకరాపురం సర్పంచ్ మహేందర్ రెడ్డి,జూకల్ మాజీ సర్పంచ్ పోరెట్టి శ్రీనివాస్ రెడ్డి,మండల బిఆర్ఎస్ ఎస్సీసెల్ అధ్యక్షుడు దేవుపల్లి శ్రీనివాస్,నందిగామ రాజశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో గోల్డ్‌మెడల్ సాధించిన ఎండి గఫూర్

-విద్యార్థిని సన్మానించిన సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి



కరాటేలో గోల్డ్ మెడల్ సాధించిన గఫూర్‌ను సన్మానించిన సర్పంచ్ ,తదితరులు

**నందిగామ ఆగస్టు7,ప్రభాతవార్త :**
నందిగామ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న ఎండి గఫూర్ కరాటే విన్యాసంతో గోల్డ్‌మోడల్ సాధించాడు.ఇటీవల మహబూబ్‌నగర్ పట్టణంలో జరిగిన కరాటే పోటీలలో కటాస్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరించి గోల్డ్‌మోడల్‌తో పాటు నేషనల్ చాంపియన్‌షీప్ మొదటి ట్రోపిని కైవాసం చేసుకున్నట్లు కరాటే మాస్టర్ అజి తెలిపారు.సాదారణ మధ్య తరగతి కుటుంబంలో జన్మించిన గఫూర్ ఇంతింతై వటుడింతే అన్నట్లు కరాటెలో మెరిసి నందిగామకు వన్నెతెవడం పట్ల నందిగామ గ్రామస్థులు హార్షం వ్యక్తం చేశారు.గోల్డ్‌మోడల్ సాధించిన విద్యార్థి ఎండి గఫూర్‌ను సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి పూలమాల వేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ఆత్మరక్షణ కోసం కరాటే అవసరమని ,చదువుతో పాటు కరాటే,కుంగ్‌పూ వంటి విద్యలు నేర్చుకోవాలని సూచించారు.కేవలం బాలురే కాకుండా బాలికలు సైతం ఆత్మరక్షణ కోసం కరాటే నేర్చుకోవాలని కోరరాఉ.గోల్డ్ మెడల్ సాధించిన ఎండి గఫూర్‌ను సర్పంచ్ అభినందించారు.జాతీయ కరాటే ఛాంపీయన్ షీప్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన ఎండి గఫూర్‌ను జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ చించెటి కృష్ణ గౌడ్,పంచాయతీ కార్యదర్శి మల్లీఖార్జున రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు నెరేళ్ల బాల్ రెడ్డి,తుప్పుడు కిష్టయ్య,ఎండి కరీం,ఈశ్వర్,ఎండి ఖాజ,తుప్పుడు శ్యామయ్య,శివ్వగల్ల రమేష్,జాంగారి రాములు,డ్రైవర్ ఖాజ కుమ్మరి నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

### మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు : ఎస్సై స్రవంతి



మండల కేంద్రంలో వాహనాలు తనఖీ చేస్తున్న ఎస్సై స్రవంతి

**కోట్‌పల్లి, ఆగస్టు 7,ప్రభాతవార్త;**
మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్సై స్రవంతి అన్నారు. సోమవారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంలో అమె వాహనాలు తనిఖీ చేశారు.ఈసందర్బంగా అమె మాట్లాడుతూ.వాహనం నడిపే టప్పుడు ఖచ్చితంగా ఏల్మెంట్ దరించాలన్నారు.మధ్యంతాగి వాహనాలు నడిపితే ప్రమాధలు చోటు చేసుకుంటాయన్నారు. వాహనాలు దారులు ఏల్మెంట్ ధరిస్తే ప్రమాధల నుంచి కాపాడుకోవచ్చున్నారు. ఏవరైన విచ్చల విడిగా మధ్యంతాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని అమె హెచ్చరించారు.అమె వెంట పోలీసు సిబ్బంది, ఉన్నారు.

## మొదటి ప్రయత్నంలో ఎస్సై అయిన సురేష్

**కోట్‌పల్లి, ఆగస్టు 7,ప్రభాతవార్త :**
మొదటి ప్రయత్నంలో తెలంగాణ పోలీస్ ఎస్సై ఫలితాలలో బంట్వారం మండలానికి చెందిన అగ్గనూర్ నాగప్ప కుమారుడైన సురేష్ మొదటి ప్రయత్నంలోనే బెటాలియన్ సాధించినందుకు మండల వాసులు గ్రామ సర్పంచు లావణ్య శ్రీనివాస్‌లు సురేష్‌కు శాలువతో సన్మానించారు. ఈసందర్భంగా సర్పంచు లావణ్య శ్రీనివాస్‌లు మాట్లాడుతూ... సురేష్ కష్టానికి దక్కిన ఫలితమని మా గ్రామానికి ఎస్సైగా ఉద్యోగం రావడంతో చాలా సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఎంపీటీసీ పద్మ వెంకటేష్, పాండు,మహేష్,టి, నర్సిములు, శంకర్‌యాదవ్, లక్ష్మన్, మల్లయ్య, నాగప్ప, సురేష్, శ్రీకాంత్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

### ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం అభినందనీయం: ఎస్సై దేవకి

**షాద్‌నగర్, ఆగస్టు 7, ప్రభాతవార్త :**
ఆపదలో ఉన్న వారికి అత్యవసరంగా రక్తదానం చేయడం అభినందనీయమని షాద్‌నగర్ మహిళా ఎస్సై దేవకి రక్తదానం చేసిన హరీష్, రఘులను అభినందించారు. ఇటీవల షాద్‌నగర్‌కు చెందిన ఓ మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ బ్లడ్ అవసరం ఉండగా షాద్‌నగర్‌కు చెందిన యువకులు స్పందించి వెంటనే రక్తదానం చేశారు. దీంతో సోమవారం ఎస్సై దేవకి సోమవారం వారిని అభినందిస్తు మెమోంటోను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై దేవకి మాట్లాడుతూ... ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి యువకులు ముందుకు రావాలని, రక్తదానం చేయడం వల్ల మరోకరి ప్రాణదాతలుగా నిలుస్తారని అన్నారు. అదేవిధంగా రక్తదానం చేసిన యువకులను యువసత్తా లక్ష్మన్‌కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో యువసత్తా లక్ష్మణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



రక్తదానం చేసిన యువకులను అభినందిస్తున్న ఎస్సై దేవక